**కథ**

భుజం మీద చినుకులు పడుతూంటే విండో గ్లాస్ పూర్తిగా క్లోజ్ చేశాను. తిరుమల ఘాట్ రోడ్‌లో బస్సు మె ికలు తిరుగుతూ నెమ్మదిగా వెళుతోంది. బయట వర్షం జోరు పె ్చింది.

టైం చూసుకున్నా ు. ఐదున్నర! చీకటి చిక్కబడుతోంది.

అలిసిపోయినట్లుంది మ ఆవిడ లక్ష్మి, సీటుకి తల ఆన్చి కళ్ళు మూసుకుని ుంది.

ఆరు నెలల క్రితం తిరు ల బ్రాంచ్ ఇన్స్‌పెక్ట్ చేయడానికి వచ్చిన రోజులు న కళ్ళ ముందు కదులుతున్నాయి.

★★★

నేను కెనరా బ్యాంక్‌లో మే ేజర్‌ని. ఇన్స్‌పెక్షన్‌లో వున్నాను! రకరకాల ఊళ్ళూ, ే నేక బ్రాంచ్‌లూ తిరిగే పని!

వాలంటరీ రిటైర్‌మెంట్ ్కంలో వెళ్ళిపోతున్న మాతోటి ఉద్యోగుల్ని సాగనం ుడానికి మా రీజినల్ ఇన్స్‌పెక్టరేట్ సిబ్బంది నాంప ్లి లో వున్న హోటల్ హాల్‌లో వీడ్కోలు సభ ఏర్పా ు చేశారు. ఆ సభలో పాల్గొనడానికి మేం విజయవాడ ఇన్స్‌పెక్టర్లం అందరం హైదరాబాద్ వెళ్ళాం!

మేనేజర్ గోపాలయ్యశెట్టిగా ఆఫీసర్ శ్రీనివాసరావుగారు ఏర్పాట్లు ఘనంగా చే రు. మా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అనంతంగా ''బావున్నారా?'' అంటూ పేరు పేరున అందరినీ పలకరించారు.

సూప్ సిప్ చేస్తున్న నా దగ్గ కి వచ్చారు ఆయన. ''తిరుమల బ్రాంచ్ ఇన్స్‌పెక్ష వుంది, మిమ్మల్ని పంపిద్దామనుకుంటున్నాను''

నా చెవులను నేనే నమ్మలేకపో యాను. తిరుమల బ్రాంచ్ ఇన్స్‌పెక్షన్ అంటే ఎలా ే న్నా రెండు వారాల పాటు తిరుమలలో వుండే అదృ ం దక్కుతుంది!

''మా కోసం కూడా ఆ ఏడుకొండలవాడిని ప్రార్థించాలి!'' నవ్వుతూ నా భు ం తట్టారు అనంతంగారు.

ఆయన ఏ.జి.ఎమ్‌గా వచ క మా ఆర్.ఐ. స్వరూప స్వభావాలే మారిపోయ యి. ఇన్స్‌పెక్టర్లలో కొత్త చైతన్యం తీసుకువచ్చారు ఆయన. ఆయన ఎంతో అనుభవజ్ఞులు. సిన్సియ ్ సబార్డినేట్స్‌ని ఎంతో అభిమానంగా చూసుకుం ారు. ''ఫామిలీని వదిలి నెలల తరబడి ఊళ్ళ వెంట తిరుగుతుంటారు. ఆరోగ్యాలు జాగ్రత్త!'' అంటూ కనిపించినప్పుడల్లా ప్రేమను కురిపిస్తారు. ఆయన వచ్చాక ''హలో'' సీరీస్ ద్వారా కొత్తగా ప్రతి నెలా మా డిపార్ట్‌మెంట్ విషయాలు, తోటి ఇన్స్‌పెక్టర్ల వి ూలు కలబోసి, ఆయన అనుభవాన్ని జోడిస్తూ మ మ్మల్ని పలకరిస్తున్నారు. నాకు ఆధ్యాత్మిక విష ాల పట్ల ఆసక్తి వున్నట్లు కనిపెట్టినట్లున్నారు. ందుకే తిరుమల బ్రాంచ్ ఇన్స్‌పెక్షన్ బాధ్యత నాకు ప్పగించారు.

''థాంక్ యూ సార్-థా ్ యూ వెరీ మచ్-మొత్తం మన ఆర్.ఐ.స్టాఫ్‌కి ుభం జరగాలని ఆ స్వామిని ప్రార్థిస్తాను!'' ఉద్వేగంగా అన్నాను నేను.

అలా అనంతంగారి ఆశీస్సులతో తిరుమల బ్రాంచ్ ఇన్స్‌పెక్ట్ చేయడానికి మే 24న ఆ బ్రాంచ్‌లో అడుగుపెట్టాను నేను.

టైం తొమ్మిదిన్నర!

చిన్న బ్రాంచ్-అయితే ఫుల్లీ కంప్యూటరైజ్డ్ బ్ర ంచ్. ముచ్చటగా వుంది!



నన్ను నేను పరిచయం చేసుకోగానే, ''అయామ్ రాజ! మోస్ట్ వెల్‌కమ్ టు తిరుమల. రండి, మా స్టాఫ్‌ని పరిచయం చేస్తాను'' కరచాలనం, చేస్తూ, నన్ను లోపలి హాల్‌లోకి తీసుకువెళ్ళారు మేనేజర్ రాజుగారు.

ఆఫీసర్ జనార్దన్, క్లర్కులు ప్రసాద్, నాయుడు, ప్యూన్ హరి-మొత్తం స్టాఫ్ అదే!

నాకు సీట్ అరేంజ్‌మెంట్స్ చూస్తూ, ''ఏం కావలసి వచ్చినా అడగండి. మొహమాట పడవద్దు!'' అన్నారు రాజుగారు.

నేను పెద్దగా నవ్వాను. ''మొహమాట పడితే నా పని అయినట్లే!''

కస్టమర్స్ రావడం ఆరంభం అయింది! కాస్సేపట్లోనే వాళ్ళలో కస్టమర్స్ కన్నా యాత్రీకులు ఎక్కువ అని అర్థం అయింది నాకు ''విజయా బ్యాంక్ ఎక్కడ?'' ''ఫలానా చౌల్ట్రీ ఎక్కడ'' ''ఫలానా అర్చనకి టికెట్స్ ఎక్కడ దొరుకుతాయి?'' ఇలా రకరకాల ఎంక్వైరీలతో యాత్రీకులు. స్టాఫ్ ఎంతో ఓపికగా అందరికీ సమాధానాలు చెప్పి పంపిస్తున్నారు.

మా బ్యాంక్ స్టాఫ్ అయితే దేశం నలుమూలల నుంచి ఫ్యామిలీలతో, లగేజీతో తిన్నగా బ్రాంచ్‌లోకే వచ్చేసి బైఠాయిస్తున్నారు. వాళ్ళందరికీ ఎకామడేషన్, అర్చన టికెట్స్ ఏర్పాటు చేయడంలో ఊపిరి తీసుకునే వ్యవధి కూడా లేదు రాజుగారికి.

''మా ఆర్.ఐ.కి ఫోన్ చేయాలండీ!'' అంత బిజీగావున్నా, ఆయనని డిస్టర్బ్ చేయక తప్పలేదు నాకు.

''ఓ ష్యూర్!'' అంటూ లైన్ కలిపి ఇచ్చారు ఆయన.

''హల్లో!'' సౌమ్యమైన గొంతుతో లైన్‌లో అనంతంగారు.

''నమస్కారం సార్! మీరు చెప్పినట్లుగా ఈరోజే తిరుమల ఇన్స్‌పెక్షన్ స్టార్ట్ చేశాను!''

''ఓ, వెరీగుడ్-పైన ఎకామడేషన్ చూ న్నారా?'' ఆయన అడిగేదాకా ఆ సంగతి గుర్తే నాకు! అదే అనంతంగారిలో గొప్పతనం. ఇన్స్ సౌకర్యాల గురించి, ఆరోగ్యం గురించి, కుటుం యోగక్షేమాలను గురించి అనుక్షణం ఆలోచిస్తూనే వుంటారు.

''ఇంకా లేదు. చూసుకుంటాను సార్!''

''వీలయినన్ని దర్శనాలు చేసుకోండి. ఆల్ ద బెస్ట్'' ఫోన్ పెట్టేశారు ఆయన.

మా మాటలు అంత బిజీలోనూ విన్నట్లున్నారు. ''మీరు తిరుపతిలో హోటల్‌లో దిగలేదా?'' అని అడిగారు రాజుగారు.

లేదన్నట్లుగా తల ఊపాను నేను. ''మా ఫ్రెండ్ జాఫర్ ఇంట్లో లగేజ్ వుంచి, స్నానం చేసి, టిఫిన్ తిని వస్తున్నాను. తిరుమలలో వుండాలనే నా ఆశ!''

''ఇంత రష్‌లో రెండువారాలు పైన అకామడేషన్ కష్టం కావొచ్చు!'' ఆలోచనలో పడ్డారు రాజుగారు.

సాయంత్రానికి నాకు శృంగేరిమఠంలో రూమ్ ఇప్పించడంలో కృతకృత్యులు అయ్యారు ఆయన. సెకండ్ ఫ్లోర్‌లో నీట్‌గా, అధునాతనంగా వున్న రూమ్!

''థాంక్ యూ వెరీమచ్ తిరుమలలో రెండు వారాల బస ఏర్పాటు చేసినందుకు!'' రాజుగారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పుకున్నాను.

తెల్లవారుఝామునే లేచి సుప్రభాతం, తోమాల సేవ, అర్చన, అర్చనాంతర దర్శనం ఏదో ఒకటి చూసుకుని, బ్రాంచ్‌కి వచ్చేవాడిని! ఏదీ దొరకని రోజు, చేతికి సుదర్శన చక్రం వేయించుకుని, రాత్రి దర్శనానికి వెళ్ళేవాడిని!

బ్రాంచ్‌కి రోజులో డజనుమందికి పైగా స్టాఫ్ మెంబర్లు, తెలిసినవాళ్ళు వస్తూండేవారు. పనిలో ఏకాగ్రత కుదరడం కష్టం! అక్కడి స్టాఫ్ ఓపికకి ఆశ్చర్యం వేసేది! విసుగనేది లేకుండా ప్రవాహంలా వచ్చే యాత్రికులకి బ్యాంకింగ్ సేవలతోపాటు, వాళ్ళకు కావలసిన అన్ని అవసరాలు చూసేవారు. ముఖ్యంగా రాజుగారు భొంగరంలా తిరుగుతూనే వుండేవారు.

ఆ రోజు మధ్యాహ్నం మూడింటికి, లంచ్ తరువాత, మర్నాడు రాబోయే ఎవరికోసమో పద్మావతి గెస్ట్‌హౌస్‌లో రూమ్ బుక్ చేయడానికి వెళ్ళారు రాజుగారు.

ఎవరి పనుల్లో వాళ్ళం వున్నాం!

''ఎక్స్‌క్యూజ్‌మీ!'' సీరియస్‌గా లోన్ డాక్యుమెంట్లు చూస్తున్న నేను ఉలిక్కిపడి తలెత్తాను.

తలంతా ముగ్గుబుట్టలా వున్న ఓ ముసలావిడ! ముక్కు మీదకు జారిపోతున్న పాతకాలం నాటి కళ్ళజోడు! బాగా మాసి, నలిగి వున్న నల్లచీర! మనిషి కొద్దిగా ముందుకు వంగి వుంది!

''ఎస్-ఏం కావాలి?'' అడిగాను.

''ఓ వెయ్యి రూపాయల లోన్!''

''అలా కూర్చోండి. మేనేజర్ గారు వస్తారు!'' సోఫా చూపించాను.

ఆవిడ కూర్చుంది. మనిషి బాగా ఆయాసపడుతున్నట్లుగా కనిపించింది.

''మంచినీళ్లు తాగుతారా?' నా మాట పూర్తికాకముందే, స్టీలుగ్లాసులో ఫిల్టర్ వాటర్ తీసుకువచ్చాడు హరి!

నీళ్ళు గటగట తాగేసి, ఖాళీ గ్లాసు హరి చేతికిస్తూ, ''థాంక్స్'' అంది ఆవిడ.

నేను నా పనిలో పడ్డాను.

''లోన్ విషయంలో మీరు నిర్ణయం తీసుకోలేరా?'' హఠాత్తుగా అడిగింది ఆవిడ.

''నేను ఈ బ్రాంచ్ ఇన్స్పెక్ట్ చేయడానికి వచ్చాను. మేనేజర్‌గారు వచ్చేస్తారు. ఇంతకీ మీరెక్కడ వుంటారు?''

''వైజాగ్‌లో!''

''వ్వాట్?'' అదిరిపడ్డాను నేను. ''అక్కడ వుండే మీకు ఇక్కడ లోన్ దేనికి?''

నా మాటలకి ఆవిడ నుంచి జవాబు రాకముందే రాజుగారు వచ్చేశారు!

ఆయనే మేనేజర్ అని గ్రహించినట్లుంది, ''మేనేజర్‌గారూ! నాకు అర్జంట్‌గా వెయ్యి రూపాయల లోన్ కావాలి!'' అంది ఆవిడ, తనని తాను పరిచయం చేసుకోకుండానే!

''దేని కోసం లోన్? మీరుండేదెక్కడ?'' కర్ఛీఫ్‌తో మొహం తుడుచుకుంటూ అడిగారు రాజుగారు.

''నేను వైజాగ్‌లో వుంటాను. తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో వస్తూండగా కావలి దగ్గర నా పెట్టె ఎవరో కొట్టేశారు. హ్యాండ్ బ్యాగ్‌లో వున్న కొద్ది పాటి డబ్బుతో, తిరుమలకి వచ్చి, స్వామి దర్శనం చేసుకున్నాను. మా ఊరు వెళ్ళడానికి డబ్బులేదు. అందుకు లోన్ కావాలి!''

''అటువంటి కారణాలకి లోన్ ఇవ్వడం కుదరదు!''

''బ్యాంక్‌లు వున్నది అవసరంలో వున్నవాళ్ళను ఆదుకోడానికేగా?''

''అవును''

''ఇప్పుడు నేనెంతో అవసరంలో వున్నాను. అర్జంట్‌గా వెయ్యి రూపాయల లోన్ శాంక్షన్ చేయండి!'' అరిచినట్లుగా అంది ఆవిడ.

''చూడండి, లోన్ శాంక్షన్ చేయడానికి కొన్ని నియమాలుంటాయి. మీరు మా ఖాతాదారులై వుండాలి! మా బ్రాంచ్ పరిధిలో నివాసం వుండాలి'' అంటూ ఇంకా ఏదో చెప్పబోయారు రాజుగారు.

''అవన్నీ నాకు చెప్పకండి!'' విసుగ్గా అంది ఆవిడ.

''చూడండి..మీరు'' అంటూ కల్పించుకోబోయాడు హరి.

''అయామ్ లీల..మిస్ లీల..'' 'మిస్' అనే మాటను ఒత్తి పలుకుతూ సీరియస్‌గా అంది ఆవిడ.

''లీలగారూ! మీరు కోరినట్లుగా మీకు లోన్ ఇవ్వలేం! మీరు మరోచోట ప్రయత్నించండి. మేం ఇన్స్పెక్షన్ వర్క్‌లో బిజీగా వున్నాం!'' నిక్కచ్చిగా చెప్పేశాడు హరి.

''హరి..నువ్వు నీ పని చూసుకో!'' రాజుగారు అలా అనడంతో లోపలికి వెళ్ళిపోయాడు హరి.




మాచిరాజు కామేశ్వరరావు

''అయితే నాకు లోన్ ఇవ్వరా?''

లేదన్నట్లుగా తల ఊపారు రాజుగారు.

అంతసేపూ ధీమాగా వున్న ఆవిడ బిక్కమొహం వేసింది. సోఫాలో వెనక్కువాలి బిగ్గరగా ఏడవడం ఆరంభించింది.

తిరుమల కొండమీద పర్సుపోయిందని, పెట్టెపోయిందని, తప్పిపోయామని అనేకమంది తారసపడుతూనే వుంటారు. అయితే ఇలా బ్రాంచ్‌లోకి వచ్చేసి, ఏడుస్తూ కూర్చుంటే ఇబ్బందే!

హరి హఠాత్తుగా లోపలి నుంచి మళ్ళీ వచ్చాడు. అందరి దగ్గరా తలో పది వసూలు చేసినట్లున్నాడు.

''లీలగారూ-ఇదిగో ఏభై రూపాయలు. ఇక వెళ్ళండి!'' అన్నాడు.

లీల ఆ ఏభై రూపాయలు విసిరికొట్టింది.

''నేను బిచ్చగత్తెను కాను!'' కళ్ళజోడు టీపాయ్ మీద పెట్టి భోరుమని ఏడ్చేసింది.

అందరం బొమ్మల్లా అవి...నే చూస్తున్నాం!

లీల హఠాత్తుగా ఏడ్పు ఆ...''మీ బ్యాంక్ రూల్స్ ఒప్పుకోకపోతే మీలో ఎవర...నా వెయ్యి రూపాయిలు అప్పివ్వండి. వైజాగ్ ...ళ్ళగానే పంపేస్తాను!'' అంది అందరివైపూ ఆశగా చ...స్తూ.

అందరం చూపులు తప్పిం...సుకున్నాం!

''ప్లీజ్! ఎవరయినా ...య్యి రూపాయలు సర్దండి!'' పమిట చెంగుతో క...ద్దుకుంటూ, అర్థింపుగా అంది లీల.

''నేను సర్దుతాను. అయితే అబ్బాయి కాలేజీ ఫీజ్ కట్టాలి! పి.ఎఫ్.లోన్ దానికో...మే తీశాను! నాలుగు రోజుల్లో డబ్బు పంపించేయ...లి!'' హరి అలా అనడం అందరికీ ఆశ్చర్యం కలి...ంచింది.

అప్పటిదాకా లోన్ ఇచ్చేది ...ు వెళ్ళమన్న మనిషి, తన లోన్ డబ్బు ఆవిడకి ఇవ్వ...నికి సిద్ధపడ్డాడు!

''నేను ఆడిన మాట త...ను!'' లీల కళ్ళల్లో కొత్తకాంతి. ''రెండు రోజుల్లో ...కు డి.డి. అందుతుంది!''

''మరోసారి ఆలోచించుకో...'' పది వంద రూపాయల నోట్లు హరి చేతిలో పెడ...తూ అన్నాడు క్యాషియర్ ప్రసాద్.

హరి ఏమీ సమాధానం చె...లేదు! నిద్రలో నడుస్తున్నవాడిలా, ఆ వెయ్యి రూ...యిలు తీసుకువచ్చి లీల చేతిలో పెట్టాడు.

వెయ్యి రూపాయలు బ్యాగ్...లో పెట్టుకుని, హరి చేయి ఆసరాగా చేసుకుని సోఫా...ంచి లేచింది లీల. ''ఒక కాగితం మీద మీ పేరు, ...డ్రస్ వివరంగా వ్రాసి ఇవ్వండి!''

హరి తన వివరాలు వ్రాసిన ...గితం ఆమె చేతికి చ్చాడు. ఆ కాగితం కూడా ...గ్‌లో వేసుకుని, ''మెనీ థాంక్స్! ఆ ఏడుకొండ...వాడు నిన్ను చల్లగా చూస్తాడు!'' హరిభుజం తట్టి, ...ళ్ళిపోయింది లీల!

''ఆవిడ నాటకం ఆడుత...ందని తెలుస్తూనే వుంది. వెయ్యి రూపాయలు ఎ...ఇచ్చావ్?'' ఆమె మెట్లు దిగగానే వుండబట్టలేని ...డిలా తన సీట్ లోంచి లేచి వచ్చాడు జనార్దన్.

''ఇటువంటి వాళ్ళని కొండ...ద ఎంతమందిని చూడం?'' నాయుడు.

హరి బు...్రగోక్కున్నా...ు. ''ఆవిడ కళ్ళజోడు తీసేసి ఏడు...స్తూ వుంటే అచ్చం మా అమ్మలా అని...ం చింది!''

''పోనీలే! ఆ డబ్బు ఎలా ...గా తిరిగి వచ్చేది లేదు! మీ అమ్మకి ఇ...చ్చా వనుకుంటే అదో తృప్తి!'' నవ్వా...డు ప్రసాద్.

రెండురోజుల తరువాత ...రి పేరుమీద ఏదో కవరు వచ్చింది.

''మీ అమ్మ దగ్గర నుంచే...గా చూడు!'' అన్నాడు ప్రసాద్.

నాకూ కుతూహలంగానే వుం...

ఉత్తరం చదువుతున్న ...రి మొహంలో వెలుగు!

''పెళ్ళయిన పదేళ్ళ తరువాత మా చెల్లెలికి అబ్బాయి పుట్టాడు!'' అంటూ అప్పటికప్పుడు అందరికీ స్వీట్స్ తెచ్చి ఇచ్చాడు హరి!

లీల దగ్గర నుంచి ఉత్తరం కోసం, హరికన్నా మేమే ఎక్కువగా ఎదురుచూశాం అనడంలో అతిశయోక్తి లేదు.

పదిహేడు రోజులు పట్టింది ఇన్స్‌పెక్షన్ పూర్తి కావడానికి! రాజుగారి పుణ్యాన పద్నాలుగుసార్లు ఆ కోనేటి రాయుడిని దర్శించే అదృష్టం కలిగింది.

'ఈ పుణ్యంలో సగం అనంతంగారిదే!' అనుకున్నాను తిరుమలలో బస్ ఎక్కుతూ.

ఏడుకొండలవాడితో పదిహేడు రోజులు అనుబంధం! కళ్ళు చెమ్మగిల్లాయి తిరుమల వదలాలంటే!

ఎంతో సంతోషంగా, సంతృప్తిగా గడిచిన ఆ పదిహేడు రోజుల్లో, లీల ఒక చేదు అనుభవం! తెలిసి తెలిసి మోసపోయిన హరి పట్ల జాలి!

మళ్ళీ ఆరు నెలల తరువాత మా శ్రీమతితో, నెల్లూరు పెళ్ళికి వచ్చి, అక్కడి నుంచి తిరుమలకి బయలుదేరాం.

★★★

''లేవండి మహాశయా! అందరూ దిగిపోయారు!'' మా లక్ష్మి కుదుపుతూంటే ఈ లోకంలోకి వచ్చాను.

బయట వర్షం లేదు. చల్లటి ఈదురుగాలి!

ఆటో ఎక్కి తిన్నగా శృంగేరిమఠంకి వెళ్ళిపోయాం!

మఠం, కళ్యాణమండపం రంగు రంగుల దీపాలతో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి!

''సరోజ వెడ్స్ సంతోష్'' రకరకాల పుష్పాలతో అందంగా పేర్చిన అక్షరాలు.

బయట నిలబడి వున్న చలపతిని చూడగానే ప్రాణం లేచి వచ్చినట్లయింది. మఠంలో రూమ్‌ల అలాట్‌మెంట్ ఆయనే చూస్తారు.

నన్ను చూడగానే గుర్తుపట్టి, ''బావున్నారా సార్?'' అన్నాడు చలపతి నవ్వుతూ.

''ఆ..అనుకోకుండా తిరుమల వచ్చాం. ఒక రూమ్..''

''సారీ సార్..ఖాళీ లేవు''

''ఒకరోజు కోసం..'' డీలాపడిపోయాను...

''పెళ్ళివారు అన్ని రూమ్‌లు బుక్ చే...న్నారు సార్. అన్నట్లు పెళ్ళికూతురు తం...బ్యాంక్ స్టాఫ్..అదిగో..'' బయటికి వస్తున్న ఆ...కేసి వేలు పెట్టి చూపించాడు చలపతి.

నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను.

పట్టు పంచెలో, దీపాల వెలుగులో ధగధగ మెరి...పోతున్నాడు హరి!

నన్ను చూస్తూనే..''మీరాసార్..ఎప్పుడు వచ్చారు?'' అంటూ చాటంత మొహం చేసుకుని ...దగ్గరకొచ్చాడు హరి.

''ఈ పెళ్ళి..'' నాకు చూస్తున్నదంతా కలలా అని పిస్తోంది.

''మా అమ్మాయిదే!'' నన్ను ఓ పక్కకి తీసికె ళ్ళాడు హరి.

''అంతా ఆ లీలమ్మ దయ!'' అంటూ జరిగింది నాకు టూకీగా వివరించాడు!

వెయ్యి రూపాయలు అప్పుగా తీసుకెళ్ళిన లీ...దగ్గర నుంచి నాలుగు నెలల వరకూ ఎటువంటి కబురూ లేదుట! అంతా అప్పటివరకూ హరిని ఆ...పట్టిస్తూనే వున్నారట! రెండు నెలల క్రితం హరి...వెతుక్కుంటూ వైజాగ్ నుంచి ఒక లాయర్ వచ్చా డట! లీల తిరుమల నుంచి వస్తూనే సివియర్ హార్ట్ ఎటాక్ వచ్చి, రెండు నెలలు మంచం మీద వుండిపో యిందట! ఆవిడ బ్రహ్మచారిణి. వారసులంటూ ఎవరూ లేరు. లక్షల ఆస్తివుంది. ఇల్లు, తునిలో పున్న మామిడితోట ఆ ఏడుకొండల వాడికే వ్రాసేసిందట! పదిహేను లక్షల వరకూ వున్న బ్యాంక్ డిపాజిట్లు హరి పేరున వ్రాసిందట! ఆవిడ వీలునామా అమలు చేయడానికి తిరుమల స్వయంగా బయలుదే... వచ్చాడు ఆ లాయర్.

''అలా లీలమ్మ దయతో కొండమీదే ఘనంగా చేస్తున్నాను మా అమ్మాయి పెళ్ళి!'' లైటు వెలుగులో హరి కళ్ళల్లో మెరుస్తున్న ఆనందభాష్పాలు.

''రాజుగారు ప్రమోషన్ వచ్చి వెళ్ళిపోయారు. తిరుపతి నుంచే సుబ్రహ్మణ్యంగారు మేనేజర్‌గా వచ్చారు. ఒక్క గంటలో అందరూ వస్తారు. మా అమ్మాయి పెళ్ళికి మీరు మేడమ్‌గారితో సహా రావడం ఆనందంగా వుంది. ఒక గంటలో తయారయి భోజనాలకి వచ్చేయండి!'' జేబులోంచి ఒక రూమ్ తాళం చెవి తీసి, నా చేతిలో పెడుతూ అన్నాడు హరి!

రూమ్‌లోకి వెళ్ళే లోపలే, జరిగిందంతా అడిగి తెలుసుకున్న లక్ష్మి ''మంచివాడికి ఎప్పుడూ మేలే జరుగుతుంది. అంతా ఆ ఏడుకొండలవాడి లీల'' అంది.

ఆ మాట అక్షరాలా నిజం అనిపించింది నాకు.

★

